క్లుప్తంగా

రెడ్డి జాగృతి సంఘం జిల్లా అధ్యక్షుడిగా సైదిరెడ్డి



సైదిరెడ్డిని సన్మానిస్తున్న స్నేహితులు

రామగిరి(నల్లగొండ): కనగల్ మండలానికి చెందిన గాదె సైదిరెడ్డి రెడ్డి జాగృతి సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. సైదిరెడ్డి రెండో సారి అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం స్నేహితులు పట్టణంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మైల మురళీధర్‌రెడ్డి, ఐతం యాదగిరి, మర్రి సైదులు, నకిరేకంటి కిరణ్‌కుమార్, వరికుప్పల రవి, నలపరాజు సైదులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

కేతేపల్లి : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని టీపీసీసీ మైనారిటీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ.యూసుఫ్‌జానీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన చట్టంలోని అంశాల పరిష్కారానికి నిధులు కేటాయించకపోవడం తెలంగాణ పట్ల కేంద్రం పక్షపాత వైఖరికి నిదర్శనమన్నారు.

వైద్యశిబిరం సందర్శన



మంగళపల్లిలో పర్యటించి వ్యక్తిని పరీక్షిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి

నకిరేకల్ : మండలంలోని మంగళపల్లి గ్రామంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్యశిబిరం శుక్రవారం నాల్గవ రోజు కొనసాగింది. ఈ శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి సందర్శించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ జమురుద్దీన్, ఎంపీఓ ఫర్వేద్, హెచ్‌ఈఓ రాపోలు రవి ఉన్నారు.

ఆరోగ్యమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

శాలిగౌరారం : రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రలకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని ఆరోగ్యమిత్ర ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేడె గోవర్ధన్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఆరోగ్యమిత్రల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు.

తెలంగాణ కళావేదిక అధ్యక్షుడిగా లింగయ్య



మునుగోడు: తెలంగాణ కళావేదిక మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడిగా చొల్లేడు గ్రామానికి చెందిన వనం లింగయ్య నియమితులయ్యారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నకరకంటి కిరణ్‌కుమార్ శుక్రవారం లింగయ్యకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు పందిరి సైదులుతోపాటు కళాకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మాదకద్రవ్యాలపై అవగాహన



మాట్లాడుతున్న చండూరు సీఐ వెంకటయ్య

మునుగోడు : యువత మాదకద్రవ్యాలను తమ దరికిచేరకుండా చూసుకోవాలని చండూరు సీఐ వెంకటయ్య సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ మంచి గుణగణాలు కలిగినవారితోనే స్నేహ సంబంధాలు పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ అంజయ్య, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో రేషన్‌డీలర్‌కు గాయాలు

రామగిరి(నల్లగొండ): రోడ్డు ప్రమాదంలో రేషన్ డీలర్‌కు తీవ్ర గాయాలైన ఘటన శుక్రవారం తిప్పర్తి మండలంలో చోటుచేసుకుంది. వివరాలు.. మండలంలోని కంకణాలపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ గంటికంపు ఎల్లయ్య(50) అనిశెట్టి దుప్పలపల్లి పెట్రోల్ బంకు వద్ద రోడ్డు దాటుతుండగా నల్లగొండ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తున్న గుర్తు తెలియని కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎల్లయ్య తల, చేతులు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఎల్లయ్యను చికిత్స నిమిత్తం 108 వాహనంలో నల్లగొండకు తరలించారు.

మహానగరంగా అభివృద్ధి చేసుకుందాం

- స్లమ్ ఏరియాలో కూడా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం
- టౌన్‌లో ఆస్తులు కూల్చొద్దనే బైపాస్‌రోడ్డు మంజూరు చేయించా
- రోడ్లు, డ్రెయినేజీకి రూ.145 కోట్లు విడుదల చేయిస్తా
- కౌన్సిల్ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పక్కన కలెక్టర్, మున్సిపల్ చైర్మన్

నల్లగొండ టూటౌన్ : రాష్ట్రంలోనే జీహెచ్‌ఎంసీ తరువాత నల్లగొండ మున్సిపాలిటీ అతిపెద్ద పట్టణమని, నల్లగొండను మహానగరంగా, సర్వాంగసుందరంగా అభివృద్ధి చేసుకుందామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి హాజరై మాట్లాడారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీసీరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి రూ.145కోట్లతో ప్రతిపాదనలు కలెక్టర్ ద్వారా సీఎంకు పంపామన్నారు. రెండు, మూడు రోజుల్లో ఆ నిధులు మంజూరు చేయిస్తానన్నారు. నేషనల్ హైవే పట్టణంలో నుంచి వెళ్లితే అనేక భవనాలు, నివాసాలు కూల్చాల్సివచ్చి ప్రజలు ఖరీదైన ఆస్తులు, దేవలయాలు, చర్చిలు, మజీదులు కోల్పోవాల్సి వస్తుందని, తాను ఆలోచించి కేంద్ర మంత్రితో మాట్లాడి నల్లగొండకు రూ.700కోట్లతో బైపాస్‌రోడ్డును మంజూరు చేయించానన్నారు. పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని, స్లమ్ ఏరియాలో కూడా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మిస్తామన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో డ్రెయినేజీలు, సీసీరోడ్లు, ఇంటింటికి తాగు నీరందించి సమస్యలు లేని పట్టణంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమన్నారు. పట్టణంలో ఉన్న అన్ని రకాల హాస్టల్స్ ఒకే చోట ఉండే విధంగా ఎస్ఎల్‌బీసీ సమీపంలో 50ఎకరాల స్థలంలో రూ.80కోట్లతో భవనాలు నిర్మిస్తామన్నారు. తాను ప్రజల కోసం ఏదైనా పట్టుబట్టి సాధిస్తానని, దీనికి ఉదాహరణే నల్లగొండలో రైల్వేట్రాక్ వద్ద ఫ్లైవర్ నిర్మాణం అని స్పష్టంచేశారు. రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి సాధిస్తే రాజకీయ సన్యాయం చేస్తానని ఆనాడు గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నా.. తాను స్పందించకుండా ఢిల్లీకి తిరుగుతూ బ్రిడ్జి మంజూరు చేయించి 18నెలల్లో పూర్తి చేయించానన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. పట్టణంలో వారసత్వంగా, గ్రామకంఠ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి హక్కు పత్రాలు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. గ్రామకంఠాలు, ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు కట్టుకున్న వారి హక్కు పత్రాలపై లోతుగా విశ్లేషించి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అంతకు ముందు పలువురు కౌన్సిలర్లు వార్డుల్లోని సమస్యలను మంత్రికి విన్నవించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ప్రజారోగ్యశాఖ ఎస్ఈ కందుకూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఈఈ రాములు, ప్రజారోగ్యశాఖ ఈఈ సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పాలకవర్గ సభ్యులు

ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన మంత్రి



వినతులు స్వీకరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ : పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను ప్రజల నుంచి స్వీకరించి అక్కడికక్కడే కొన్ని సమస్యలను అధికారులకు చెప్పి పరిష్కరించారు. మిగిలినవాటిని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి



రైతుబీమా దరఖాస్తును స్వీకరిస్తున్న నకిరేకల్ ఏడీఏ రామారావు నాయక్

కేతేపల్లి : నూతనంగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని నకిరేకల్ ఏడీఏ రామారావునాయక్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతుబీమా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. 18నుంచి 59సంవత్సరాల మధ్య వయసు కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులన్నారు. జూన్ 28వరకు రిజిస్ట్రేషన్ చేసుకుని పాస్‌పుస్తకం పొందిన రైతులు వారి పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో పాటు రైతుబీమా దరఖాస్తు ఫారాన్ని స్వయంగా వచ్చి క్లస్టర్ పరిధిలోని ఏఈఓలకు అందజేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అదే విధంగా ఏపీజీవీబీ బ్యాంకును సందర్శించి రుణమాఫీపై బ్యాంకు అధికారులతో చర్చించారు. ఆయన వెంట ఏఓ బి.పురుషోత్తం, ఏఈఓ బాలరాజు, వీరేష్, ఉమేష్ ఉన్నారు.

ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించాలని వినతి

నల్లగొండ టూటౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించాలని కోరుతూ బీజేపీ ఎస్టీ మోర్చా నాయకులు శుక్రవారం పట్టణంలో డీఆర్ఓ రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్టీ మోర్చా నాయకులు బాలాజీనాయక్, వడ్త్య శంకర్‌నాయక్, గణేష్ రాథోడ్, భాస్కర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా బీజేపీ



సమావేశంలో మాట్లాడుతున్న దర్శణం వేణు

చండూరు : పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు, నాయకులకు బీజేపీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని బీజేపీ చండూరు మున్సిపల్ ఇన్‌చార్జ్ దర్శణం వేణు అన్నారు. శుక్రవారం చండూరులో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో చండూరు మున్సిపాలిటీని బీజేపీ కైవసం చేసుకోబోతుందని అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నరసింహ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, అసెంబ్లీ కో కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నకిరెకంటి లింగస్వామిగౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, శ్రీహరి, సోమ శంకర్, శివ పాల్గొన్నారు.

దేశ రక్షణలో సైనికుల పాత్ర కీలకం



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ కేడెట్లు, అధ్యాపకులు

రామగిరి(నల్లగొండ) : దేశ రక్షణలో సైనికులు పాత్ర కీలకమని ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎన్జీ కళాశాలలో కార్గిల్ విజయ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్జీ కళాశాల, కేపీఎం కళాశాల ఎన్‌సీసీ కేడెట్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. భారత దేశ సాయుధ దళాల ధైర్యం, పరాక్రమానికి ప్రతీక ఈ కార్గిల్ దివస్ అని కొనియాడారు. అనంతరం అస్సాంలో విధులు నిర్వర్తిస్తూ మృతి చెందిన ఎన్జీ కళాశాల పూర్వ విద్యార్థి ఈరటి మహేష్‌కు ఎన్‌సీసీ కేడెట్లు, సిబ్బంది పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ చిలుముల సుధాకర్, కేపీఎం కళాశాల ఎన్‌సీసీ అధికారి జిల్లా నర్సింహ, ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నారు.

శ్రీరామకోటి ఆలయంలో శాకంబరి ఉత్సవం



కుంకుమ పూజ నిర్వహిస్తున్న భక్తులు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని బీట్‌మార్కెట్‌లో గల శ్రీవాసవీమాత, శ్రీఉమామహేశ్వరస్వామి సహిత శ్రీరామకోటి ఆలయంలో ఆషాఢమాసం సందర్భంగా శాకంబరీ ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపార్వతీ, వాసవీమాతలను కూరగాయలతో అలంకరించారు. ఉదయం అష్టోత్తర పూజలు, సామూహిక కుంకుమార్చనలు జరిపారు. అదే విధంగా 110మంది మహిళలు కుంకుమార్చన పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రేపాల భద్రాద్రిరాములు, బండారు వెంకటేశ్వర్లు, అర్రూరు సత్యనారాయణ, గుడిపాటి సత్యనారాయణ, శివకోటి నెహ్రూ, పోలా భిక్షపతి, గుండా రమేష్‌బాబు, వనమా మనోహర్, జగిని శరత్‌బాబు, వనమా లక్ష్మయ్య, గుబ్బా సత్యనారాయణ, పల్లెర్ల సాయితరుణ్ తదితరులు పాల్గొన్నారు.



శాకంబరి అలంకరణలో అమ్మవారు

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



పాఠశాలకు సామగ్రి అందజేస్తున్న భాస్కర్‌రెడ్డి

నాంపల్లి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ స్వర్ణకుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని దామెర ప్రాథమికొన్నత పాఠశాలకు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.70వేల విలువగల సామగ్రి పంపిణీ కార్యక్రమంలోని ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వంగూరి భాస్కర్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్లు వూరే సుగ్రీవరెడ్డి, రత్నాకర్, బుచ్చిరెడ్డి, విజయ, మాజీ సర్పంచ్ యాదయ్య, పాఠశాల చైర్మన్ బల్లుల నాగరాణి, వెంకటరమణ, జ్యోతి, శ్రీహరి, గురిజ మహేష్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో అంగన్‌వాడీ ఆయా మృతి

చిట్యాల: మండలంలోని పిట్టంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా విధులు నిర్వహిస్తున్న మేడి కిష్టమ్మ(50) తీవ్ర జ్వరంతో అనారోగ్యానికి గురై శుక్రవారం మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో కిష్టమ్మ ఆయాగా పనిచేస్తోంది. కాగా శుక్రవారం తీవ్ర జ్వరంగా ఉండడంతో ఆమె విధులకు రాలేదు. కిష్టమ్మకు జ్వరం తీవ్రం కావడంతోపాటు బీపీ తగ్గిపోవడంతో కుటుంబ సభ్యులు ఆమెను వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. తీవ్రం జ్వరంతో పాటు గుండెపోటుతో కిష్టమ్మ అప్పటికే మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. మృతురాలికి భర్త, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషిచేయాలి



విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పిస్తున్న అంజిరెడ్డి

నార్కట్‌పల్లి : విద్యార్థులు హైస్కూల్ స్థాయిలోనే లక్ష్యం ఎంచుకొని సాధించేంత వరకు నిరంతరం కృషిచేయాలని ఇంఫాక్ట్ ఫౌండేషన్ మోటివేషనల్ స్పీకర్ గూడూరు అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మాండ్ర, ఎల్లారెడ్డిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇంఫాక్ట్ ఫౌండేషన్ వారి సహకారంతో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై నిర్వహించిన అవగాహన తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. కార్యక్రమంలో ఇంఫాక్ట్ సభ్యులు కన్నెబోయిన నర్సింహ, పాలకూరి రమేష్, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు కృష్ణయ్య, హిమజ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గీత ఉన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని వినతి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని పలు శివారు ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా మారాయని వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట్ల కొత్త రోడ్లు వేయించాలని కోరుతూ బీజేపీ ఫ్లోర్‌లీడర్ బండారు ప్రసాద్, కౌన్సిలర్ గుర్రం ధనలక్ష్మి వెంకన్న, పిల్లి రామరాజుయాదవ్ శుక్రవారం పట్టణంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పట్టణం నుంచి పిట్టంపల్లి, అక్కలాయిగూడెం, నడివారిగూడెం, బుద్దారం తదితర ప్రాంతాలకు వెళ్లే రోడ్లు గుంతలమయంగా ఉన్నాయని మంత్రికి వివరించారు. అదే విధంగా సొంతిళ్లు లేని వారి కోసం అంత్యక్రియల సమయంలో గదులు నిర్మించాలని కోరారు.

పర్యాటక కేంద్రంగా మార్చాలి..

పానగల్ ఉదయ సముద్రం అభివృద్ధి కోసం మంజూరైన నిధులు దారి మళ్లించకుండా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి చొరవ తీసుకోవాలని కోరుతూ కోఆప్షన్ మెంబర్ కొండూరు సత్యనారాయణ మంత్రికి వినతిపత్రం అందజేశారు.

రాష్ట్ర బడ్జెట్‌లో దళితులకు అన్యాయం



నల్లగొండ టూటౌన్ : నిరసన తెలుపుతున్న బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దళితులకు నిధులు సరిపడా కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు సుభాష్ విగ్రహం వద్దకు రాగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. దళితులకు అన్యాయం జరిగితే నిరసన తెలిపే హక్కు కూడా లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయకులు పోతెపాక సాంబయ్య, మిర్యాల వెంకటేశం, దాయం భూపాల్‌రెడ్డి, రావెళ్ల కాశమ్మ, చింత శివరామకృష్ణ, బోగరి అనిల్‌కుమార్, మహేష్, పల్లె ప్రకాష్, దాసరి సాయి, ఈశ్వర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

చిట్యాల: రాష్ట్ర బడ్జెట్‌లో దళితుల సంక్షేమానికి గతంలో కంటే తక్కువ నిధులు కేటాయించినందుకు నిరసనగా చిట్యాలలో బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ దళితుల సంక్షేమానికి గతంలో కంటే రూ.3500 కోట్ల నిధులు తక్కువగా కేటాయించారన్నారు. చిట్యాల మున్సిపాలిటీ బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జోగు శేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ బీజేపీ ఎస్సీ మోర్చా కన్వీనర్ కోరబోయిన లింగస్వామి, చిట్యాల మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కూరెళ్ళ లింగస్వామి, చికిలంమెట్ల అశోక్, కన్నెబోయిన మహాలింగం, జిట్ట విష్ణు, రవివర్మ పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన



నకిరేకల్ : చిన్నారులతో ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : పట్టణంలోని వాసవి కళాశాల ఆవరణలో ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీవీఎం ఎయిడెడ్ పాఠశాలను శుక్రవారం ఆ ఫౌండేషన్ చైర్మన్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించారు. కొద్దిసేపు చిన్నారులతో గడిపారు. ఆయన వెంట హెచ్‌ఎం భద్రయ్య, ఇన్‌చార్జ్ సతీష్ ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

కనగల్ : మండల పరిధిలోని తేలకంటిగూడెం గ్రామానికి చెందిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అంగరక్షకుడు బోగరి శరత్ తండ్రి తిరుపతయ్య అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం ఆయన సతీమణి పుష్ప తిరుపతయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్, నల్లగొండ మార్కెటింగ్ మాజీ చైర్మన్ గుండెబోయిన భిక్షంయాదవ్, కనగల్ యూత్ అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు బోగరి రాంబాబు, బిల్లపాటి మోహన్‌రెడ్డి, గుండబోయిన రమేష్‌యాదవ్, కనగల్ కేవీఆర్ సోషల్ మీడియా అధ్యక్షుడు పోలే విజయ్, శీను, వెంకన్న, సైదులు ఉన్నారు.

స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న మాదగాని శ్రీనివాస్‌గౌడ్

నల్లగొండ టూటౌన్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలందరూ పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన నల్లగొండ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలందరూ కష్టపడి మెజార్టీ గ్రామాల్లో సర్పంచ్‌లుగా గెలవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు సాధించామని, కష్టపడితే గెలుపు బీజేపీదే అవుతుందన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బోగరి అనిల్‌కుమార్, పోతెపాక సాంబయ్య, దాయం భూపాల్‌రెడ్డి, కొత్తపల్లి ప్రమోద్, మహేష్, చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.



గోరింటాకు పండుగ

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని విద్యానగర్‌కాలనీలో మహిళలు ఆషాఢమాసం సందర్భంగా శుక్రవారం గోరింటాకు పండుగ సందడి చేశారు. మహిళలు చేతులకు గోరింటాకు పెట్టుకొని ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో సంధ్యారాణి, గాయత్రి, తుమ్మల పద్మ, వీణారెడ్డి, లీలావతి పాల్గొన్నారు.

డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ.3.75లక్షల విరాళం



ప్రోగ్రాంలో పాల్గొన్న టోల్‌ప్లాజా అధికారులు

రామగిరి(నల్లగొండ) : కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా క్యూబ్ హైవేస్ రూట్స్ ఫౌండేషన్, నామ్ ఎక్స్‌ప్రెస్వే లిమిటెడ్ మాడుగులపల్లి టోల్ ప్లాజా ఆధ్వర్యంలో శుక్రవారం తిప్పర్తి మోడల్‌స్కూల్‌కు సుమారు రూ.3.75లక్షలతో డైనింగ్ హాల్ నిర్మాణం చేయించారు. అదే విధంగా తిప్పర్తి కస్తూరిబా గాంధీ విద్యాలయానికి 5టేబుల్స్, 4 బీరువాలు, 1ఇన్వర్టర్‌ను, మాడుగులపల్లి కస్తూరిబా గాంధీ విద్యాలయానికి కంప్యూటర్, ప్రింటర్, టేబుల్ కుర్చీ, కేశరాజుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు 16కుర్చీలను బహూకరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు హెడ్ శ్రీకాంత్‌బాబు, ప్రాజెక్టు మేనేజర్ ప్రసాద్, ప్లాజా మేనేజర్ వెంకటేశ్వర్లు, షాహిదుల్ల, మేఘన, నరేష్, మదార్, హెచ్‌ఎం పాల్గొన్నారు .

డ్రెయినేజీలు నిర్మించాలి

నాంపల్లి : మండల కేంద్రంలోని పలు ప్రధాన రోడ్లు గుంతలతో, బురదమయంగా ఉండడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలని బీజేపీ మండల అధ్యక్షుడు దాచపల్లి నర్సింహ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ, బీఆర్ఎస్, స్థానిక ప్రజల ఆధ్వర్యంలో వీధుల్లో నిలిచిన బురద నీటిలో వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచి 8నెలలు కావస్తున్నా మండలంలో ఏ ఒక్క అభివృద్ధి పనులు ప్రారంభించలేదన్నారు. కార్యక్రమంలో చిరుమామిళ్ల గిరిబాబు, మంటిల్లి శ్రీశైలం, నాంపల్లి సతీష్, శ్రీకాంత్, యాదమ్మ, భిక్షం, జనార్దన్, రాము, లింగస్వామి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపునకు పనిచేయాలి

నకిరేకల్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మిరియాల వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం నకిరేకల్‌లో జరిగిన బీజేపీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నకిరేకల్ పట్టణంలో నెలకొన్న సమస్యలపై పార్టీ శ్రేణులు దృష్టిసారించాలన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనుగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గుడుగుంట్ల సాయన్న, వనం వేణు, పందాల సైదులు, కాడింగు నాగరాజు, చంద్రగిరి శ్రీను, యన్నం వెంకటేశం, తుండు నాగరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కాంగ్రెస్

నల్లగొండ టూటౌన్ : గత అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.సలీం అన్నారు. శుక్రవారం పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన సీఐటీయూ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.